TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :31 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.25.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00


## మమత హాస్పిటల్

ప్రసూతి మరియు జనరల్
(ప్రసూతి & సర్జికల్)
24/7 Emergency Services
సంతానలేమి వారికి ప్రత్యేక చికిత్స కలదు

ఉచిత మెగా వైద్య శిబిరము



అందరూ వినియోగించుకోగలరు
తేది: 13-08-2025 బుధవారము రోజున
అందుబాటులో ఉన్న మందులు ఉచితంగా ఇవ్వబడును.
డా॥ మహాలక్ష్మీ
యం.బి.బి.యస్., డి.ఎన్.బి.
Obstetrics & Gynaecology
Regd. No. 06626

స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు సలహాలు, సూచనలు ఇవ్వబడును.
✤ ప్రెగ్నెన్సీ టెస్ట్ ఉచితంగా చేయబడును ✤ మూత్ర పరీక్ష ఉచితంగా చేయబడును
క్యాంపులో చూపించుకున్న వారు నెలలోపల ఆదిలాబాద్ లోని మమత హాస్పిటల్ లో ఏ ఇతర సమస్యలకైనా చూపించుకుంటే ఓపి ఫీజు లేకుండా ఉచితముగా చూడబడును.
ఈ క్యాంపులో చూయించుకున్న వారికి
నార్మల్ డెలివరి రూ॥ 10,000/- సిజరిన్ డెలివరి రూ॥ 15,000/-
• గర్భవతులు • సంతానం లేనివారు • అధిక రక్తస్రావం సమస్య • తెల్లబట్ట సమస్య • మూత్ర సమస్య • కడుపు నొప్పి సమస్య • గడ్డలు
ఈ క్యాంపులో చూపించుకున్న వారికి సర్జరిలో 25% 1 సంవత్సరం వరకు రాయితి ఇవ్వబడును.
నటరాజ్ టాకీస్ ఎదురుగా, ఆదిలాబాద్. సెల్. 9160116018



# రాజకీయాలకతీతంగా 'హైడ్రా'




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: "హైడ్రా రాజకీయాలకతీతంగా పనిచేస్తోంది. ఇది ఒకటి రెండేండ్లకు పరిమితం కాదు.. వందేండ్ల ప్రణాళికతో ముందుకెళ్తోంది.. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనం అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.." అని హైడ్రా కమిషనర్, ఐజీ ఏవి.రంగనాథ్ స్పష్టం చేశారు. వ్యక్తుల ప్రయోజనాలకన్నా ప్రజల ప్రయోజనాలకు మాత్రమే హైడ్రా ప్రాధాన్యత ఇస్తోందని, ఎవరో చెప్పారని గుడ్డిగా నమ్మి పనిచేయదని అన్నారు. అన్ని అంశాలపై పూర్తిగా అధ్యయనం చేశాక ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. కొన్ని సందర్భాల్లో మేధావులు, నిపుణులతో రాత్రి 11గంటల వరకు చర్చించిన రోజులున్నాయని తెలిపారు. హైడ్రా ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో 'మహానగర అభివృద్ధి–ఆటంకాలు' అనే అంశంపై టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో శనివారం 'మీట్ ది ప్రెస్' నిర్వహించారు. బషీర్‌బాగ్‌లోని సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో.. హైడ్రాపై ప్రజల్లో నెలకొన్న అపోహలు, వివాదాలు, అనుమానాలను కమిషనర్ ఏవి.రంగనాథ్ నివృత్తి చేసే ప్రయత్నం చేశారు. మొదట్లో ఏ సంస్థకైనా ఒడుదుడుకులు తప్పవని, హైడ్రా కూడా అనేక అవరోధాలు, విమర్శలను ఎదుర్కొంటూ ఏడాది కాలంగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజల్లో హైడ్రా పట్ల నమ్మకం పెరిగిందనడానికి కూకట్‌పల్లి నల్లచెరువు నిదర్శనమని తెలిపారు. విపత్తుల నుంచి నగర ప్రజలను రక్షించేందుకు, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు కృషి చేస్తున్నామన్నారు. హైడ్రాలో ప్రస్తుతం 200 మంది సిబ్బంది వరకు పనిచేస్తున్నారని తెలిపారు. కొన్ని నిర్ణయాలు కఠినంగా ఉన్నా.. వాటి ఫలితాలు భవిష్యత్‌లో బాగుంటాయని, కబ్జాదారుల నుంచి నగరాన్ని కాపాడి రాబోయే తరాలకు మంచి వాతావరణం, అభివృద్ధిని అందిస్తామన్నారు. హైడ్రా పనితీరుతో ప్రతి ఒక్కరిలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై అవగాహన వచ్చిందన్నారు. పార్కులు, నాలాలు, చెరువులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, ఆ తర్వాత ప్రభుత్వ భూములు, లేఆవుట్స్, ఎన్‌క్రోచ్‌మెంట్స్‌పై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటి వరకు కోట్లు విలువచేసే 500ఎకరాల ప్రభుత్వ స్థలాలను కాపాడామని, ప్రస్తుతం ఆరు చెరువులను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సీఎస్ఆర్ పేరుతో కొందరు ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారని చెప్పారు. 50 ఎకరాలున్న చెరువు 12ఎకరాలు అయిందని, అదే తరహాలో నాలాలు ఆక్రమణకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని చెరువులకూ సాంకేతిక ఆధారాలతో ఎఫ్‌టీఎల్ మార్కు చేస్తున్నామని, నాలాలను నోటిఫై చేస్తున్నామని చెప్పారు. ఫాతీమా కాలేజీనా.. మల్లారెడ్డి కాలేజీనా.. ఇంకోటా అనేది చూడమని, ప్రభుత్వ స్థలాలు, నాలాలు, చెరువులను ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. 2015 – 2016లో ఫాతీమా కాలేజీ కట్టారని, ఆ సమయానికి అక్కడున్న చెరువుకు ప్రాథమికంగా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ నిర్ధారణ కాలేదన్నారు. ఫాతీమా కాలేజీ ఏర్పాటు తర్వాత అక్కడ బస్తీలు, నివాస గృహాలు నిర్మాణమయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు 80శాతం చెరువులకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ అయింది కానీ ఫైనల్ నోటిఫికేషన్ కాలేదన్నారు. కొద్ది నెలల్లోనే నగరంలోని అన్ని చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను సైంటిఫిక్‌గా హద్దులను నిర్ధారించి ఫెన్సింగ్ చేస్తామన్నారు. హైడ్రా ఏర్పడిన తర్వాత అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవన్నారు. హైడ్రా రాకముందు నిర్మాణాలు, పర్మిషన్లు తీసుకుంటే వాటి జోలికెళ్లబోమని స్పష్టం చేశారు. పేదల ఇండ్లను కూల్చబోమన్నారు. తప్పని పరిస్థితుల్లో కూల్చివేస్తే అన్ని విధాలా విచారించి ప్రభుత్వం నష్టపహారం చెల్లిస్తుందన్నారు. కూకట్‌పల్లిలో షెడ్స్‌ను మాత్రమే కూల్చేశామన్నారు. ఎవరైనా తమకు అన్యాయం జరిగిందని భావిస్తే కోర్టుకెళ్లొచ్చని సూచించారు. ఎన్ కన్వెన్షన్‌పై చెరువుకు ఫైనల్ నోటిఫికేషన్ కావడంతోనే కూల్చేశామని చెప్పారు. జయభేరీ లేఆవుట్‌లో పార్కులు, రోడ్లు, ఇతర వాటికి మొదట్లో స్థలాలను కేటాయించి, ఆ తర్వాత కబ్జా చేశారన్నారు. వాటిపై ఫిర్యాదులు అందడంతోనే అక్కడ కూల్చివేతలు జరిపామని చెప్పారు. గండిపేట్‌లో సైతం ప్రజాప్రతినిధుల ఫామ్‌హౌజ్‌లు, స్థలాలను కూల్చేశామన్నారు.

ఎవరూ అపోహలకు వెళ్లకుండా రాబోవుతరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్‌ను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమి చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి కె.రామ్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేళ తియ్యని కబురు చెప్పిన తెలంగాణ ప్రభుత్వం




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణలో పండుగ వాతావరణం నెలకొంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ నిర్వాహకులకు ఒక తీపికబురు అందించింది. వినాయక చవితి, దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే గణేశ్, దుర్గామాత మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని, అయితే నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొంది ఉండాలని స్పష్టం చేసింది. ఈ నెల 27వ తేదీ నుంచి గణేశ్ చతుర్థి ఉత్సవాలు ప్రారంభం కానుండటంతో ప్రభుత్వ నిర్ణయంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


ఇప్పటికే రాజధాని హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో మండపాల ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ముఖ్యంగా, తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహ నిర్మాణ పనులు తుది ఘట్టానికి చేరుకున్నాయి. ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను ప్రకటించడంతో ఈ ఏడాది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో మండపాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గనుంది.

## ఫ్లైఓవర్ కింద ఇరుక్కుపోయిన భారీ వినాయక విగ్రహం



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: హైదరాబాద్ పంజగుట్ట చౌరస్తాలో ఫ్లైఓవర్ కింద గణేశుడి లారీ ఇరుక్కుపోయింది. ఖైరతాబాద్ వైపు నుంచి అమీర్ పేట్ వైపునకు వెళ్తున్న గణేషుడి విగ్రహ లారీ ఫ్లైఓవర్ కింద జామ్ అయింది. విగ్రహం ఎత్తు ఎక్కువగా ఉండడంతో ఫ్లైఓవర్ కింద నుంచి లారీ వెళ్లడానికి వీల్లేకుండా పోయింది. దాంతో పంజగుట్ట చౌరస్తాలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. పంజగుట్ట చౌరస్తాలో ఫ్లైఓవర్‌కు తగిలి ఇరుక్కున్న గణేషుడి లారీని బంజారాహిల్స్ వైపునకు మళ్లించారు. ఈ ఏడాది ఆగస్టు 27న వినాయక చవితి పండుగను జరుపుకోనున్నారు. గణేష్ చతుర్థి ఉత్సవాలకు పల్లెలు, పట్టణాలు సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే కొన్ని చోట్ల మండపాల నిర్మాణాలు పూర్తి కాగా.. గణేష్ విగ్రహాలు కూడా చేరుకున్నాయి. గణేష్ విగ్రహాల కొనుగోలు సందర్భంగా నగరంలో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది.

## బాలకృష్ణకు అరుదైన అంతర్జాతీయ గౌరవం..





WORLD BOOK OF RECORDS

INCLUSION LETTER

Subject : Inclusion in Gold Edition of World Book of Records, UK for Recognition of 50 Years as a Hero in Indian Cinema.

Esteemed,

World Book of Records is a leading organization in the world for registering world records. Its area of operation spans across all continents. The organization, along with world records, also provides certification and publishes information about global heritage, worldwide institutions, and prominent personalities. The organization actively engages in creative efforts towards fostering the spirit of global brotherhood, world peace, and environmental conservation.

It gives us immense pleasure to acknowledge your remarkable contribution of over 50 years as a lead hero in Indian cinema, an extraordinary achievement that has inspired millions and stands as a testament to your dedication, talent, and enduring presence in the entertainment industry.

In recognition of your unparalleled cinematic journey spanning five decades, and your continued service to society as Chairman of Basavatarakam Indo American Cancer Hospital & Research Institute for 15 years, we are honored to inform you that your name has been considered for inclusion in World Book of Records.

Your contribution to Indian cinema and public life reflects the spirit of perseverance, leadership, and cultural enrichment, aligning with the values upheld by our institution.

We congratulate you on your exceptional accomplishments and look forward to honouring your legacy through this global platform.

With warm regards and best wishes for your continued success.

Yours sincerely,
Santosh Shukla
CEO

E : office@worldbookofrecords.uk
M : England +44 7774 94 8750
M : India +91 999 39 50000

WORLD BOOK OF RECORDS
www.worldbookofrecords.uk

హైదరాబాద్: నటసింహం నందమూరి బాలకృష్ణ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఒక అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని అందుకున్నారు. భారతీయ సినీ పరిశ్రమలో కథానాయకుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, బ్రిటన్ కు చెందిన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ఆయనకు 'గోల్డ్ ఎడిషన్ రికగ్నిషన్' పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మైలురాయిని చేరుకుని, ఈ గౌరవాన్ని పొందిన తొలి భారతీయ నటుడిగా బాలకృష్ణ చరిత్ర సృష్టించారు. యాభై ఏళ్ల పాటు హీరోగా కొనసాగడం అనేది భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అరుదైన విషయం. ఈ విశేషమైన ఘనతను గుర్తించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, బాలకృష్ణ సినీ ప్రయాణాన్ని ప్రశంసిస్తూ ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వేడుకలో బాలకృష్ణకు అధికారికంగా పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ వార్త తెలియగానే ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కడ వరకు తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన విశిష్ట వ్యక్తి సురవరం : సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి భౌతికకాయాన్ని సీపీఐ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అక్కడే సంతాప సందేశం రాసి సీఎం సంతకం చేశారు. సీఎం వెంట మంత్రి సీతక్క, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి తదితరులున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సురవరం మరణం పేద,బలహీన వర్గ ప్రజలకు తీరని లోటు అని అన్నారు. కడ వరకు తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన విశిష్ట వ్యక్తి అని కొనియాడారు. సురవరం సుధాకార్ రెడ్డి గారు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి గారి పేరు పెట్టాలని సూచించారు.

## 28 జీఓను రద్దు చేయాలి




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 28ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ డిమాండ్ చేశారు. శనివారం టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో 28 జీవోను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో మధ్యాహ్న భోజన విరామ సమయంలో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్ సీపీఎస్ నోడల్ కార్యాలయంలో జరిగిన నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక రెండు నెలల్లోనే రాష్ట్రంలోని రెండు లక్షలకుపైగా ఉన్న సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులను 28 జీవో ద్వారా నూతన పెన్షన్ విధానంలోకి గత ప్రభుత్వం నెట్టిందని విమర్శించారు. తద్వారా పాత పెన్షన్ విధానంలోకి వెళ్లే అవకాశాన్ని చేజార్చుకున్నామని అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేస్తే రాష్ట్రానికి నయా పైసా ఆర్థిక భారం ఉండబోదని అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ ఆధీనంలో ఉన్న పీఎఫ్ఆర్డీఏలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచి వచ్చిన కాంట్రిబ్యూషన్ సుమారు రూ.4.6 లక్షల కోట్లు స్టాక్ మార్కెట్లోకి మళ్లిస్తున్నారని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమం సామాజిక భద్రత గురించి ఏనాడు ఆలోచించలేదన్నారు. రాష్ట్రానికి ప్రభుత్వ ఉద్యోగుల నుంచి దాదాపు రూ.17 వేల కోట్ల ఎన్పీఎస్ ట్రస్ట్ వద్ద ఉన్నాయని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లోనే మ్యానిఫెస్టోలోను సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరిస్తామంటూ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వ సొమ్ము, ఉద్యోగి కంట్రిబ్యూషన్‌ను తేవాలన్నారు. 28 జీవో ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేంద్రరావు, ప్రధాన కార్యదర్శి శ్యామసుందర్, కోశాధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భార్యను ముక్కలు చేసిన భర్త

బోడుప్పల్: అమృత్ తెలంగాణ: మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో హృదయాన్ని హత్తుకునే ఘటన చోటుచేసుకుంది. బోడుప్పల్ ఈస్ట్ బాలాజీ హిల్స్, శ్రీనివాస్ నగర్‌లో భార్యను దారుణంగా హతమార్చిన భర్త, ఆపై శరీరాన్ని ముక్కలు ముక్కలుగా చేసిన ఘటన స్థానికులను షాక్‌కు గురి చేసింది. వివరాల్లోకి వెళితే వికారాబాద్‌కు చెందిన మహేందర్ రెడ్డి (28), స్వాతి అలియాస్ జ్యోతి (21) లు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. మహేందర్ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఏడాది క్రితం కూడా ఈ జంట ఇదే ఇంట్లో నివసించినప్పటికీ, కొంతకాలం వేరెక్కడో ఉండి, నెల క్రితం తిరిగి బోడుప్పల్ శ్రీనివాస్‌నగర్‌లోని గతంలో నివాసం ఉంటున్న ఇంటికి వచ్చారు.అయితే గత రాత్రి ఘోర సంఘటన జరిగింది. భార్య స్వాతిని వివాదాల నేపథ్యంలో మహేందర్ రెడ్డి హతమార్చి ముక్కలు ముక్కలుగా చేశాడు. ఈ విషయాన్ని గ్రహించిన అమ్మాయి బావ పోలీసులకు సమాచారం అందించాడు. మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో ప్రాంతమంతా కలకలం రేగింది.

# కోరుట్లలో వీధి కుక్కల స్వైర విహారం - ప్రజల భద్రతకు సవాల్

## తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం: అధికారులు.





కోరుట్ల అమృత్ తెలంగాణ ఆగస్టు 24 కోరుట్ల పట్టణంఅభివృద్ధి చెందుతున్న కొద్దీ మౌలిక వసతులు పెరుగుతున్నాయి. కానీ వీధి కుక్కల సమస్య మాత్రం రోజురోజుకూ తీవ్రమవుతోంది. పగటిపూట నిశ్శబ్దంగా కనిపించే వీధి కుక్కలు రాత్రివేళల్లో గుంపులుగా తిరుగుతూ వాహనదారులకు, పాదచారులకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు వీటికి బలి కావడం ఆందోళన కలిగిస్తోంది, ఇటీవలి కాలంలో పట్టణంలో పలు కాలనీలు, బస్తీలలో వీధి కుక్కల దాడులు ఎక్కువయ్యాయి. రోడ్లపై నడుస్తున్న వారిని తరుమడం, స్కూళ్లకు వెళ్తున్న చిన్నారులను కరవడం వంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. రాత్రి వేళల్లో బైక్‌పై ప్రయాణిస్తున్నవారిని కుక్కలు వెంబడించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. కుక్కల కాట్లతో గాయపడినవారికి రేబీస్ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది. ఇది అత్యంత ప్రమాదకరమైన వ్యాధిగా వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రతి సంవత్సరం చాలా మంది కుక్కల కాట్లతో ఆసుపత్రులకు చేరుతున్నారని, వ్యాక్సిన్ తీసుకోకపోతే ప్రాణాపాయం తప్పదని వైద్యులు చెబుతున్నారు. వీధి కుక్కల పెరుగుదలకు పలు కారణాలు ఉన్నాయి. చెత్తను నియంత్రించకపోవడం, ఆహారం కోసం వీధులపైకి వచ్చే జంతువులను అరికట్టకపోవడం ప్రధాన కారణాలనీ,అలాగే మున్సిపల్ అధికారులు సమయానికి శస్త్రచికిత్సలు (స్టెరిలైజేషన్) చేయకపోవడం వల్ల వీటి సంఖ్య వేగంగా పెరుగుతోంది. అని పట్టణ ప్రజలు వాపోతున్నారు,కొంతమంది కరుణతో వీధి కుక్కలకు ఆహారం పెడుతు అవగాహన లేకుండా వీధుల్లోనే పెట్టడం వలన మరింత గుంపులుగా చేరి విరుచుకుపడే పరిస్థితి ఏర్పడుతోందనీ అంటున్నారు, అధికారులు చర్యలు తీసుకోవడంతో పాటు పలు చూచనలు చేస్తున్నారు చిన్నపిల్లలను రాత్రివేళల్లో ఒంటరిగా బయటకు పంపకూడదు. వీధి కుక్కలు గుంపుగా ఉన్న ప్రదేశాలను దాటేటప్పుడు జాగ్రత్త వహించాలి. కుక్కలను రెచ్చగొట్టే చర్యలు చేయకూడదు. ఎవరైనా కుక్క కరిస్తే వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సిన్ తీసుకోవాలనీ త్వరలోనే పరిష్కారం చేస్తామని అధికారులు తెలియజేస్తున్నారు,ఇది ఇలా ఉండగా ప్రజల భద్రత కోసం మున్సిపల్ అధికారులు మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందనీ శస్త్రచికిత్సల ద్వారా వీధి కుక్కల సంఖ్యను తగ్గించడం, శానిటేషన్ వ్యవస్థను బలోపేతం చేయడం అత్యవసరమని అలాగే ప్రతి కాలనీలో శుభ్రతపై దృష్టి పెట్టాలనీ కుక్కల సమస్యను తేలికగా తీసుకుంటే రాబోయే రోజుల్లో మరింత పెద్ద ముప్పుగా మారే ప్రమాదం ఉందనీ పట్టణ ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు వీధి కుక్కల సమస్య కేవలం ఒక పట్టణ సమస్య కాదు అన్ని గ్రామాల్లో,పట్టణాల్లో ఇది ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన విషయం, ప్రజలు స్వయంగా జాగ్రత్తలు పాటించడం, అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవడం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. లేదంటే వీధి కుక్కల స్వైర విహారం ప్రజల జీవితాలను ఇబ్బందులకు గురి చేస్తూనే ఉంటుందనీ ఇటు ప్రజలు,అటు అధికారులు అందరూ జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని విజ్ఞానవంతులు చెబుతున్నారు.

# వేములకుర్తి లో మారెమ్మ తల్లికి బోనాలు



అమ్మవారి దగ్గరకు వెళుతున్న గ్రామ ప్రజలు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 24 మండలంలోని వేములకుర్తి గ్రామంలో 16 కుల సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం మారమ్మ తల్లి, గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారులలో అమ్మవారికి బోనం, చీర, సారెలు, పూజా సామగ్రిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు చల్లగా ఉండాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరు మొత్తం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది,ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పోతరాజులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కై టీ యుటిఎఫ్ డిమాండ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం డిమాండ్ చేశారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టియుటిఎఫ్ సంఘ భవనంలో జిల్లా కార్యవర్గాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

1)పెండింగ్‌లో ఉన్న 5 కరువు భత్యాలను తక్షణమే విడుదల చేయాలని

2)ఆరోగ్య రక్షణ పథకాన్ని (EHS) జూలై నెల ఆఖరులోపే పూర్తిస్థాయిలో నిబంధనలను రూపొందించి అమలు చేయాలని

3) క్యాబినెట్ సమావేశంలో ఆమోదించిన విధంగా నెలకు 700 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు క్రమం తప్పకుండా చెల్లించాలని

4)కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని

5)ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు చేయుటకు తక్షణమే అధికారులకు ఆదేశాలు జారి చేయాలని

6)2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారి చేసిన 57 మెమో ద్వారా పాత పెన్షన్ అమలు చేయాలని

7)పీ ఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని 51శాతం ఫిట్‌మెంట్ అమలు చేయాలని




టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లచ్చిరాం మాట్లాడుతున్న దృశ్యం

8) స్థానికత ప్రాతిపదికగా అదనపు పోస్టులు సృష్టించి జీఓ 317 బాధితులకు న్యాయం చేయాలని

9)నూతనముగా ఏర్పడిన మండలాలకు MEO పోస్టులను మంజూరు చేయాలని

10)SSA ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు వేతనాన్ని మంజూరు చేయాలని

తదితర 63 డిమాండ్లను పరిష్కరించాలని TGEJAC ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పలుమార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో సెప్టెంబర్ 1 వ తేదీ నుండి ఉద్యమ కార్యచరణను ప్రకటించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 1: జిల్లా కేంద్రాల్లో నల్ల బ్యాడ్జిలతో నిరసన ప్రదర్శనలు. సా. 3 గం.లకు హైదరాబాద్, నాంపల్లి, తెలుగు లలిత కళాతోరణంలో పోరాట సదస్సు. సెప్టెంబర్ 8 -19 వరకు: వివిధ జిల్లాలలో బస్సు యాత్రలు. అక్టోబర్ 12: చలో హైదరాబాద్ TGEJAC పోరాట కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాయిరి శ్రీకాంత్, ఎం.జలంధర్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు జె.బలిరామ్, రాష్ట్ర సహాధ్యక్షులు అల్లూరి భూమన్న, జిల్లా కార్యదర్శులు రవీందర్ రెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామస్తులు



కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఆడే గజేందర్



హాజరైన గ్రామస్తులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్,మాజీ ఎంపీ సోయం బాపురావు, ఆదిలాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి గార్లతో దేవాపూర్ గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందాం - దేవాపూర్ యువకులు త్వరలోనే దేవాపూర్ గ్రామానికి బస్ స్టాండ్ నిర్మాణానికి, లైబ్రరీ నిర్మాణానికి కృషి చేస్తా - ఆడే గజేందర్ ఈ రోజు తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు మరియు కుల పెద్దలు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, మాజీ ఎంపీ సోయం బాపురావు, ఆదిలాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని, గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమైందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజల మధ్యలో ఉంటూ వివిధ పథకాలు అమలు చేస్తూ, నిరుపేదలకు అండగా నిలుస్తున్న తీరు చూసి మరియు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి చూసి వారి నాయకత్వంలో దేవాపూర్ గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చూసి ఈ రోజు యువకులు చేరడం జరిగిందని, దేవాపూర్ గ్రామ యువకులను మెచ్చుకోవాలి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అని ముందుకు వచ్చిన యువకులకు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి స్వాగతం పలుకుతున్నాం 49 ఇందిరమ్మ ఇళ్లు దేవాపూర్ గ్రామానికి ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వందని మరియు త్వరలోనే దేవాపూర్ గ్రామానికి బస్ స్టాండ్ నిర్మాణానికి, లైబ్రరీ నిర్మాణానికి కృషి చేస్తానని ఆడే గజేందర్ గారు తెలిపారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అరవింద్, బుచ్చిబాబు, రాజు, అనిల్ , నాని, వినోద్, సందీప్, ప్రణీత్,సాయి పవన్, శంకర్, కల్యాణ్, వెంకటేష్, ఈశ్వర్, యాదవ సంఘం నాయకులు శ్రీరామ్, సంతోష్,అజయ్, ముదిరాజ్ సంఘం నాయకులు లచ్చన్న, దారవేన గంగాధర్,మైనారిటీ మేకులు ఆసిఫ్, రహీం దాదాపు 80 మంది చేరారు ఈ కార్యక్రమంలో తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి గారు, బొల్లారం బాబన్నా,ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ విభాగం అధ్యక్షులు సేద్మకి ఆనంద్ రావు, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, భూమయ్య, సిలర్, ప్రతాప్, రూపేష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రమేష్, యండి సద్దాం, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వం భరించాలని

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఇందులో భాగంగానే బేలా లోని పెన్ గంగా నది పరివాహక గ్రామలైన సాంగిడి, భేదోడా, మనియర్ పూర్ తదితర గ్రామాల్లో పర్యటించి నీట మునిగిన పంటపొలాలను పరిశీలించి, పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... వరదల వల్ల పంట నష్టపోయిన రైతులు అధైర్య పడకుండా ప్రైవేట్ అప్పులు, బ్యాంకు అప్పులు ఏమున్నా నేరుగా తనను కలిసి తమ సమస్యలను చెప్పుకోవచ్చు అన్నారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి ని కలిసి జిల్లాలో నష్టపోయిన పంటల వివరాలను




పత్తి పంటలు పరిశీలిస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

స్వయంగా తెలియజేసి, రైతులను ఆదుకునే తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఇటీవల మంత్రి జిల్లాలో పర్యటించి, పదివేల ఆర్థిక సాయం చేస్తామని చెప్పిన దానిమీద సైతం క్లారిటీ లేదని పేర్కొన్నారు. రైతులతో పాటు కౌలు రైతుల సైతం పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయారని ఈ నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయాలని కోరారు. మండల నాయకులు ఇంద్రజిత్ మురళీధర్ ప్రవీణ్. దత్త నిక్కము సందీప్.నవీన్. రాము రాకేష్. సూర్య . తదితరులు ఉన్నారు

# చనిపోయిన మేక మాంసం విక్రయం

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 24 మండలంలోని వర్ష కొండ గ్రామంలో ఆదివారం మాంసం వ్యాపారులు చనిపోయిన మేక మాంసాన్ని విక్రయించినట్లు జరిగిన ప్రచారం, గ్రామంలో ఆందోళనకు దారితీసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని ముగ్గురు మటన్ వ్యాపారులు మాంసాన్ని విక్రయిస్తుండగా మాంసం నుండి దుర్వాసన రావడంతో గ్రామస్తులు వీడిసి సభ్యులు మటన్ వ్యాపారులని నిలదీయడంతో అసలు విషయం బయటపడింది. దీంతో ఆగ్రహించిన గ్రామంలో పెద్దలు చనిపోయిన మేక మాంసాన్ని ట్రాక్టర్లో వేసి డంపింగ్ యార్డ్ కు తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు గ్రామంలోని మాంసం మార్కెట్ కు చేరుకొని ఎలాంటి అల్లర్లు జరగకుండా ఇరు వర్గాలకు సర్ది చెప్పారు. అనంతరం చనిపోయిన మేక మాంసాన్ని విడీసీ సభ్యులు కలెక్ట్ చేసి ఫుడ్ ఇన్స్పెక్టర్కు



పంపుతున్నట్లు తెలిసింది. అంతకుముందే మాంసాన్ని తీసుకొని వెళ్లి వండుకొని తిన్నవారు ఆందోళన గురవుతున్నట్లు తెలిసింది.

# నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



నూతన అధ్యక్ష కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం న్యూస్ ముధోల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు లోలం భూమున్న (వెలుగు) అధ్యక్షులు షఫీ ఉల్లాఖాన్ (మున్సిప్ ) ప్రధాన కార్యదర్శి పీసర శ్రీనివాస్ గౌడ్, (ఆంధ్రజ్యోతి) ఉపాధ్యక్షుడు కోలేకర్ పోతాజీ (దిశ) సహాయ కార్యదర్శి మల్లెపూల ఓమేష్(మనతెలంగాణ), కోశాధికారి పీసర మహేందర్ గౌడ్ (నవతెలంగాణ) సలహాదారులు రామారావ్,( ఈనాడు,) చంద్రమణి, (సీనియర్ జర్నలిస్టు) కార్యవర్గ సభ్యులు గంట మురళి గౌడ్ (సాక్షి)రాజేశ్వర్ (నమస్తే తెలంగాణ) తజూముల్ హైమద్ (సియాసత్) ఎంఏ ఖాలిక్ (రేనూమ దక్కన్) మమ్మద్ హైదర్ (రాష్ట్రీయ సహారా) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సభ్యులు ఘనంగా సన్మానించారు.


# 26న మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహావిష్కరణ

రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: అట్టడుగు ప్రజల ఆశాకిరణం మహాత్మ జ్యోతిబాపూలే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీసీ భవనంలో ఆదివారం రోజున పర్ష హన్మాండ్లు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ ఈనెల 26 న మంగళవారం రోజున ఉన్నదని బీసీ సంక్షేమ సంఘం నాయకులు, శ్రేణులు ,బీసీ కులసంఘాలనాయకులు పెద్ద ఎత్తునపాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పర్ష హన్మాండ్లు పిలుపునిచ్చారు, మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహావిష్కరణలో బీసీ సంక్షేమశాఖమాత్యులు పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ఆదిశ్రీనివాస్,సిరిసిల్ల



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు పాల్గొంటారని పర్ష హన్మాండ్లు అన్నారు.మహాత్మ జ్యోతిబాపూలే దంపతులుఅణగారిన వర్గాల కొరకు అనేకమైన త్యాగాలు చేశారని అవమానాలు ఎదుర్కొన్నారని దాడులకు గురైనారని అయినా ధైర్యంతో ఆ ప్రజల చైతన్యానికి విద్యావ్యాప్తికి ఎంతో కృషి చేశారని పర్ష హనుమాండ్లు అన్నారు,

## నామకరణ కార్యక్రమానికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ :ఆదిలాబాద్ పట్టణంలోని మినీ తనీషా ఫంక్షన్ హాల్లో ఆదిలాబాద్ రూరల్ ఎస్సై విశ్వవర్ధన్ – హిమాబిందు దంపతుల కుమార్తె నామకరణం కార్యక్రమం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారికి ఆశీస్సులు అందించి, తల్లితండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారికి దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో కూడిన సుఖసంతోషమయ జీవితాన్ని కలగాలని ఆకాంక్షించారు. శ్రీకాంత్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నలిమేల నవీన్ రెడ్డి, పలువురు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఆప్టిమస్ సహకారంతో ఎంపీ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



ఆలేరు :అమృత్ తెలంగాణ: యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో గల ప్రాథమిక ఆరోగ్యరం కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ విప్ ఐలయ్యతో ఎంపీ చామల కిరణ్ కుమార్ తో కలిసి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ .. ఆలేరు నియోజకవర్గంలో ఆదివారం రోజు మూడు మండలాల్లో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం నియోజకవర్గం అదృష్టం అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు తాగు నీటి ప్రాముఖ్యత గుర్తించిన ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆలేరుకు మొదటి ప్రాధాన్యతనిచ్చి మూడు చోట్ల ప్లాంట్ మంజూరు చేయడం పట్ల అభినందనలు తెలిపారు.

ఆప్టిమస్ సేవలను కొనియాడారు.ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇండ్లు సన్న బియ్యం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రేషన్ కార్డు గల ఇంటి కి 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నవి పేర్కొనకుండా చేసినవి అనేక ఉన్నాయన్నారు. హెల్త్ సెంటర్ లో జరిగిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రజలనుద్దేశించి వివరించారు.ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదలకు అండగా ఉ ఒదేనని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనాడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ మంత్రి జోగు రామన్న ఫైర్



వాగు దాటుతున్న మాజీ మంత్రి జోగు రామన్న



పత్తి పంటను పరిశీలిస్తున్న బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఇంద్రవెల్లి స్ఫూర్తితో తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి గడ్డ ను ఎన్నికల సభగా మార్చి తెలంగాణ ప్రజలకు అనేక మోసపూరిత హామీలు ఇవ్వడం ఏంటని మాజీ మంత్రి జోగు రామన్న గుర్తు చేశారు. ఇచ్చిన ప్రతి హామీని పూర్తి చేయకుంటే తగిన మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి, తంతోలి,లింగి గూడా గ్రామాలలో వరదలతో నష్టపోయి,పంట పొలాలలో నిరాశ్రేలుగా బాధపడుతున్న రైతులను జోగు రామన్న పరామర్శించారు. పంట పొలాలను సందర్శించి పంట దెబ్బతిన్న విధానాన్ని స్థానికులను అడిగి తెలుసుకున్నారు.. ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకూ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందించే దిశగా కృషి చేస్తామన్నారు..వరదలతో కొట్టుకుపోయిన లింగి గూడా బ్రిడ్జి మరమ్మత్తులతో పాటు ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది

## ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక సభకు అనుమతి ఇవ్వకపోవడం ఆదివాసీలను అవమానపరచడమే



అమృత్ తెలంగాణ ఉమ్మడి జిల్లా అదిలాబాద్ ప్రతినిధి న్యూస్ ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఏడవ గ్యారంటీ అయినా ప్రజాస్వామ్యం అమల్లో ఉందా?. మధ్య భారత దేశంలోనీ ఆదివాసీలపై మరణ హోమం సృష్టిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరి పై కాంగ్రెస్ పార్టీ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి తుడుం దెబ్బ డిమాండ్ అసలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందా? బిజెపి ప్రభుత్వము ఉందా? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ మినిస్టర్ల నిర్ణయాలకు పోలీస్ వ్యవస్థ పని చేస్తదా? పోలీసు వ్యవస్థ చెప్పినట్టే తెలంగాణ క్యాబినెట్ పనిచేస్తుందా? ఈ విషయాలను రాష్ట్రంలో ఉన్న ప్రజాస్వామ్యవాదులు చర్చించవలసిన అవసరం ఉంది తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాకముందు ఆరు గ్యారంటీలతోపాటు ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్యం గురించి ఆనాటి రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి బహిరంగ సభల్లో ప్రజాస్వామ్యం విలువల గురించి చెప్పడం జరిగింది తెలంగాణలో నిజంగా ప్రజాస్వామ్యం ఉందా ఇది రేవంత్ రెడ్డి చెప్పాలి లేదా ఆ ప్రభుత్వంలో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ జాగో తెలంగాణ టిపిజేఏసీ కాంగ్రెస్ పార్టీ సభ్యులు కానప్పటికీ ప్రజాస్వామ్యవాదులు కాంగ్రెస్ కొరకు పనిచేసి కాంగ్రెస్ అధికారంలో రావడంలో కీలక పాత్ర పోషించిన అనేకమంది నేడు గొంతు ఇప్పవలసిన అవసరం ఉంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న మీనాక్షి నటరాజన్ ఈ విషయంలో చొరవ తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి దిశ నిర్దేశం చేయవలసిన అవసరం ఉంది దేశంలో రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం గురించి పాదయాత్రలు చేస్తూ రాజ్యాంగాన్ని చేత పట్టుకొని దేశవ్యాప్తంగా తిరుగుతున్నాడు అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఏ రాజ్యాంగం ఇంప్లిమెంటేషన్ అవుతుందో ఏ ప్రజాస్వామ్యం ఉందో రాహుల్ గాంధీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వివరిస్తున్న తీరును పరిశీలించి దిశ నిర్దేశం చేయవలసిన అవసరం ఉంది

ప్రస్తుత క్యాబినెట్ మినిస్టర్లు,

రాష్ట్రంలో ఏ విధమైన ప్రజాస్వామ్యం ఉందో అవసరం ఈ క్యాబినెట్కు ఉంది ఇదే విధానాన్ని ఈ క్యాబినెట్ కొనసాగిస్తే మహారాష్ట్రలో శివసేన విడిపోయి బిజెపిగా ఏ విధంగా రూపాంతరం చెందిందో అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందున్న కాలంలో అయితది అనేదాంట్లో సందేహం లేదు తెలంగాణ రాష్ట్రం కొరకు అలుపెరగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో వెలివేయవడ్డ ప్రొఫెసర్ కోదండరామ సార్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడైన కోదండరాం సార్ నేడు జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తూ ఈ అణిచివేత ఉండద్దనే ఉద్దేశంతో నాటి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడం కోసం వ్యక్తులను సమస్తలను ఒకటి చేసి కీలక భూమిక పోషించిన కోదండరాం సార్ నేడు రాష్ట్రంలో జరుగుతున్న అప్రజాసామిక ప్రకటిత వాతావరణాన్ని తనదైన శైలితో ప్రభుత్వంపై ఒత్తిడి తేవలసిన అవసరం ఎంతైనా ఉ ంది తెలంగాణ రాష్ట్రంలో జస్టిస్ చంద్ర కుమార్ సార్ సారథ్యంలో ఏర్పడిన శాంతి చర్చల కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అయినా ఎనుముల రేవంత్ రెడ్డి గారిని కలిసిన సందర్భంలో అనేక విషయాలు చర్చించి మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది గనుక మేము ప్రజాస్వామ్యంగా ఉంటామని రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం కొరకే మా ప్రభుత్వం కృషి చేస్తుందని శాంతి చర్చల కమిటీ ప్రతినిధి బృందానికి వివరించడం జరిగింది సాక్షాత్తు ముఖ్యమంత్రి గారు మాట్లాడిన విషయాలు నేడు అమలవుతున్నాయా అమలు చేయాలనుకుంటున్నారా లేక ప్రజలను మభ్యపెట్టడం కొరకే ఇలా మాట్లాడారా ఇది తేలవలసిన అవసరం ఉంది

మధ్య భారతంలో ఆదివాసులపై ఇంత మరణ హోమం జరుగుతున్న కగారు అనే బూచి చూపెట్టి అక్కడున్న ఆదివాసులను ఎంతో మందిని చంపేస్తున్న ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం గురించి కొట్లాడుతున్నట్టుగా రాజ్యాంగాన్ని పరిరక్షకుడిగా పాదయాత్ర చేస్తున్న కేంద్రంలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న నేటి వరకు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో మధ్యభారతంలో జరుగుతున్న మరణ కాండపై సభ లో నేటి వరకు ప్రస్తావించకపోవడం దురదృష్టకరం నిజంగానే రాహుల్ గాంధీకి ప్రజాస్వామ్యంపై రాజ్యాంగంపై నమ్మకం ఉంటే మధ్య భారతంలో ఆదివాసుల మరణకాండపై మావోయిస్టుల ఎన్కౌంటర్లపై దేశంలో ఉన్న అప్రజా సామిక అప్రకటిత యుద్ధం పై వెంటనే స్పందించి పార్లమెంటులో చర్చను లేవనెత్తాలి అప్పుడే ఈ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్ముతారు

24 8 2025 నా మధ్యభారతంలో జరుగుతున్న ఆదివాసుల అననంపై కగారు వ్యతిరేక సభను నిర్వహిస్తున్న ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులను అక్రమ అరెస్టులు చేయడాన్నీ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తరపున ఖండిస్తున్నాం సభను నిర్వహించకుండా అడ్డుకున్న తెలంగాణ ప్రభుత్వాన్ని ఒక అప్రజా సామిక చర్యగా ఖండించాలి దీంట్లో నిర్వహణ కోఆర్డినేటర్ అయినా తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల సంఘం అధ్యక్షులైన గడ్డం లక్ష్మణ్ గారు పోలీసులదే పై చెయ్యిగా అడ్డుకోవడంలో అయినదని ప్రకటించడం జరిగింది. ఇది తప్పు ప్రభుత్వం ఇలాంటి ప్రజాసామిక విధానాలను అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణలో ఉన్న బుద్ధి జీవులు ప్రజలు ప్రజాస్వామిక వాదులు విద్యార్థులు యువజనలు ఉ ద్యోగులు కార్మికులు కర్షకులు తెలంగాణలో ఉన్న సమాప్త ప్రజాస్వామ్యాన్ని కోరుకునే శక్తులు వ్యక్తులందరూ కూడా ఈ అ ప్రజాసామిక చర్యలను పార్టీలకతీతంగా ఖండించవలసిందిగా కోరుతున్నాం

ఉద్యమాబివందనాలతో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోడం రేణుక ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఉయిక ఇందిర ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉప ధ్యక్షురాలు ఆత్రం గణపతి డివిజన్ అధ్యక్షులు సోయం లలిత ఆదివాసి మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు వేడమ ముకుందరావు మావల మండలం అధ్యక్షులు ఊర్వేత రజినీకాంత్ విద్యార్థి సంఘం ప్రచార కార్యదర్శి ఆదివాసీలు పాల్గొన్నారు

## కె ఆర్ కె కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సర్చ్).

70 ద్విచక్ర వాహనాలు, 15 ఆటోలు,1 కారు స్వాధీనం.
29 క్వాటర్ లిక్కర్ బాటిల్స్
మూడు గంజాయి చిన్న మొక్కలు, 10 గ్రాముల ఎండు గంజాయి లభ్యం, నిందితులపై కేసు.
ప్రజల సంరక్షణ, భద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) ల నిర్వహణ
సిసి కెమెరాల ప్రాధాన్యత పై వివరణ.
200 మంది సిబ్బందితో ఉదయం 5 గంటల నుండి తనిఖీలు.
పాల్గొన్న 40 మంది మహిళ పోలీసు అధికారులు సిబ్బంది.
నార్కోటిక్ డాగ్ రొమ తనిఖీ తో గంజాయి లభ్యం.
ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సూచన.
ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాల నిర్వహణ చట్టరీత్యా నేరం.
ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.









అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) లను నిర్వహించడం జరుగుతుందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక కేఆర్ కే కాలనీ నందు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో దాదాపు 200 మంది పోలీసులతో ఉదయం 5 గంటల నుండి కార్డెన్ అండ్ సెర్చ్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 70 ద్విచక్ర వాహనాలు, 16 ఆటోలు, ఒక కారు తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా నార్కోటిక్ డాగ్ రోమా సహాయంతో గంజాయి కై తనిఖీ చేయగా ఒక ఇంట్లో మూడు గంజాయి మొక్కలు (ఒక ఫిట్ హైట్) మరియు 10 గ్రాముల ఎండు గంజాయి లభించిందని తెలిపారు. అదేవిధంగా తనిఖీలలో షాపు నందు 29 క్వార్టర్ లిక్కర్ బాటిల్స్ లభ్యమైనట్టు తెలిపారు. ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో పాల్గొని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించకూడదని తెలిపారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమనిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు. కాలనీలలో కొత్తవారికి అద్దె ఇచ్చే సమయంలో సరైన ఎంక్వయిరీ చేసుకుని ఇవ్వాలని సూచించారు. నేరాలు చేస్తూ, తప్పులు చేస్తూ కాలనీలలో నేరస్తులు ఉంటారని ప్రజలు గమనించాలని సూచించారు. రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని, ఈవిటీజింగ్ మరియు మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మావల సీఐ కర్ర స్వామి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, ప్రేమ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి,ఎన్ చంద్రశేఖర్, ఎస్ఐలు, ఏసైలు హెడ్ కానిస్టేబుల్ లో, సిబ్బంది రిజర్వ్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మోజిగూడెం స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: సీపీఐ(ఎం)

చౌటుప్పల్ .అమృత్ తెలంగాణ: గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాదేవి సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామపంచాయతీలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పిలుపు మేరకు సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో గుర్తించిన సమస్య లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు వీధి లైట్లు గ్రామంలోని కెమికల్ కంపెనీలతో కెమికల్ కలిసి పాడైన నీళ్ల సమస్యలు సర్వే చేసి గుర్తించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వము గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ, వికలాంగుల రూ.3000 నుంచి రూ.6000 వితంతువులకు ఒంటరి మహిళలకు రూ.2000 నుంచి రూ.4000 పింఛన్లు ఉపాధి హామీ కూలీలకు 12,500 మహిళలకు 2,500 లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న హామీలు అమలు చేయాలని సైదులు డిమాండ్ చేశారు. గ్రామంలో స్థానిక సమస్యలు జాతీయ రహదారి ధర్మోజిగూడెం గేటు నుండి దోతి గూడెం వరకు బీటీ రోడ్డు గుంతల మయంగా మారిందని తక్షణమే రోడ్డును మరత్మాతు చేయాలని తెలిపారు. .గ్రామంలో దోమల సమస్యతో ప్రజలు డెంగ్యూ మలేరియా రోగాలకు గురవుతున్నారని, తక్షణమే అధికారులు స్పందించి గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి కొంతం శ్రీనివాస్ రెడ్డి డివైఎఫ్ఐ మాజీ మండల అధ్యక్షులు సామిడి నాగరాజు రెడ్డి పార్టీ సభ్యులు పగిళ్ల శశిరేఖ పక్కీరు పెంటారెడ్డి జంగం అంజయ్య జంగం రాములు ఐతరాజు సోమయ్య ఎస్సగొని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పరమహంస సచ్చిదానంద సద్గురు శ్రీ శబరి మాతాజి అఖండ జ్యోతి కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపురావు కలిసి పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్..

### డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికిన శబరి మాతాజీ భక్తులు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం లోని కజ్జర్ల గ్రామంలో నిర్వహిస్తున్న అఖండ జ్యోతి కార్యక్రమనికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ,మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు గోక గణేష్ రెడ్డి, బొల్లారం బాపన్న కలిసి ప్రత్యేక పూజలు చేశారు ముందుగా గ్రామానికి చేరుకున్న నాయకులకు డప్పు చప్పుళ్లతో శబరి మాతాజీ భక్తులు స్వాగతం పలికారు అనంతరం వారికి శాలువాతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో శబరిమాత భక్తులు, వివిధ గ్రామస్తులు ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

# మతాల మధ్య విద్వేషం రెచ్చగొట్టేలా సోషల్ మీడియా పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవు.

**ఎలాంటి ఫిర్యాదులకైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలి.**
**నేరుగా గొడవలకు దారి తీసేలా గ్రూపులు కట్టడం, గుమ్మి గూడడం చట్టరీత్యా నేరం.**
**విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన,ఫార్వర్డ్ చేసిన వారి పై కేసులు తప్పవు,**
**ప్రోత్సహించిన వాట్సాప్ గ్రూపు యజమానులపై తగిన చర్యలు తప్పవు.**
**ప్రజల సంయమనం పాటించాలి.**
**సోషల్ మీడియాపై జిల్లా పోలీసుల నిఘా.**
**సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు.ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ గ్రామీణ మండలం అంకోలి గ్రామం నందు ఇరు వర్గాల వారికి ఎలాంటి సమస్యలున్న జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వాట్సప్ గ్రూపుల నందు గొడవలకు దారి తీసేలా అందరూ జమ కావాలని పోస్టులు పెట్టడం, ఒక ప్రదేశం నందు గుమ్మి గుడడం, గ్రూపులు కట్టడం ఇలాంటి పోస్టులు వాట్సాప్ నందు స్టేటస్లుగా పెట్టుకోవడం చేస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వాట్సాప్ స్టేటస్ లుగా పోస్టులు పెడుతూ వర్గాల మధ్య రెచ్చగొట్టే వాతావరణాన్ని సృష్టించిన వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం నిఘా ఏర్పాటు చేసిందని, గొడవలకు దారి తీసేలా ఉన్న పోస్టులను ప్రోత్సహించే వాట్సప్ గ్రూపు అడ్మిన్ లపై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు సంయమనం పాటించాలని ఎలాంటి విద్వేషాలను రెచ్చగొట్టే వదంతులను నమ్మవద్దని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్న జిల్లా పోలీసు యంత్రాంగాన్ని డయల్ - 100 ద్వారా సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

# గౌడ కులస్తుల సమస్యలు పరిష్కరిస్తా

జన్నారం : గౌడ కులస్తుల సమస్యలు పరిష్కరిస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి సందర్భంగా జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ .. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయసాధన కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాదులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భారీ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గౌడ కులస్తులు కాంగ్రెస్ ప్రభుత్వానికి బాసటగా నిలవాలన్నారు.ఏజెన్సీ గ్రామమైన కవ్వాల్ లో గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కవ్వాల్ గ్రామంలోని వాగు నుండి వచ్చే మత్తడి కాలువకు రానున్న వేసవిలో శాశ్వత మరమ్మతులు చేపడతామని తెలిపారు.



# అభివృద్ధిని ఓర్వ లేక మాపై ఆరోపణలు..



ముధోల్ : అమృత్ తెలంగాణ: మేము చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ఓ నాయకుడు తప్పుడు ప్రచారాన్ని చేయటాన్ని ఖండిస్తున్నట్లు ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి అన్నారు. నియోజకవర్గం కేంద్రమైన ముధోల్ లో ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎడ్ బిడ్ గ్రామంలో ఇటీవల సిసి రోడ్డు వివాదం పై స్పందించారు. తాము గ్రామంలో ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం నిధులతో 62 లక్షలతో సిసి రోడ్డులు నిర్మించడం జరిగిందన్నారు.రెండు బోర్ బావులను కూడా తొవ్వించడం జరిగింది అన్నారు. అయితే ఇప్పటికి గ్రామంలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును పంచాయతీ రాజ్ అధికారులు ఆన్లైన్లో బిల్లు చేయలేదన్నారు. చేయని సిసి రోడ్డు 7లక్షల రుపాయల పనికి ఆన్లైన్లో ఎఫ్టీవో జనరేట్ చేశారని తెలిపారు.

నిర్మల్ పంచాయతీ రాజ్ కార్యాలయంలో తప్పిదం వల్లే ఎడ్ బిడ్ సంఘటన జరిగిందని ఆయన పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ అధికారులు విన్నపం మేరకు ఎడ్ బిడ్ లో సిసి రోడ్ ప్రారంభించినట్లు చెప్పారు. కలెక్టర్ ఆదేశాలతో సిసి రోడ్డు ఆపివేసిన మాట వాస్తవం అన్నారు. కావాలని కొంతమంది నాయకులు సోషల్ మీడియాలో, స్థానికంగా నాపై అబాండాలు వేయటం తగదన్నారు. నాపై అబండాలు వేసిన నాయకుడు గత పది సంవత్సరాల పదవి కాలంలో ఎన్ని డబ్బులు సంపాదించరో ఆధారాలతో సహా బయటపెడతానని చెప్పారు. తాను ప్రజల కోసమే పని చేస్తానని, తనపై కావాలని నిందలు వేస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ యువ నాయకులు రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ తాను రాజకీయంగా ఎదుగుతుంటే కొంతమంది తన ఎదుగుదలకు అడ్డు తగలడం తగదన్నారు. ఆష్ట గ్రామంలో సుమారు 90 లక్షల రుపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.

దీన్ని ఓర్వలేకనే తనపై అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే గుణపాఠం చెప్తారు అని చెప్పారు. అభివృద్ధిలో పోటీ పడలే కానీ అడ్డుకోవడంలో కాదన్నారు. ఎడ్ బిడ్ రోడ్డు విషయంలో పంచాయతి రాజ్ ఏఈఈ సస్పెన్షన్ కావడం బాధాకరమన్నారు. నిర్మల్ పంచాయతీరాజ్ కార్యాలయంలో అధికారుల కుట్రవల్ల ఏఈఈ పై నేపం నెట్టరని ఆరోపించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ప్రేనాంథ్ రెడ్డి, పతంగి కిషన్, కిషన్ పటేల్, ఆత్మ స్వరూప్, దిగంబర్, ఖాలిథ్ పటేల్, నగేష్, అజీజ్,సందుర్ యాదవ్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# వాత్సల్యలో ప్రజాపిత రక్తదాన శిబిరం..

భువనగిరి :అమృత్ తెలంగాణ: భువనగిరి మండలంలోని అనంతారంలో గల వాత్స్యల ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రజాపిత బ్రాహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్యాంప్ ఇన్చార్జి బి కె చంద్రావతి అక్కయ్య మాట్లాడుతూ.. బ్రహ్మకుమారీల మాజీ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రాజయోగిని దాది ప్రకాశమణి జీ 18వ వర్ధంతి సందర్భంగా"యూనివర్సల్ బ్రదర్హుడ్ రోజుని పురస్కరించుకొను భారతదేశం, నేపాల్లో రక్తదాన కార్యక్రమం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ను సృష్టించనున్నట్లు తెలిపారు. ఈ మెగా ప్రచారాన్ని ఆగస్టు 17న న్యూఢిల్లీలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జెపి నడ్డా ప్రారంభించారని, ఆగస్టు 22 నుండి 25 వరకు దేశవ్యాప్తంగా 1500ం బ్రహ్మకుమారీ సేవా కేంద్రాల్లో ఒకేసారి భారీ రక్తదాన శిబిరాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు.

# గ్లిజరిన్ లేకుండానే ఏడ్చాను: చిరంజీవి



రవితేజ మెగాస్టార్ చిరంజీవి కాంబినేషన్ లో మల్టీ స్టారర్ మూవీగా వాల్తేర్ వీరయ్య ప్రేక్షకుల ముందుకి వచ్చింది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ మూవీ సూపర్ సక్సెస్ అందుకుంది. ఇక ఈ సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్ తో పాటు వింటేజ్ చిరంజీవిని చూసే అవకాశం వచ్చిందనే మాట ఆడియన్స్ నుంచి వినిపిస్తుంది. రెగ్యులర్ కమర్షియల్ కథ అయినా కూడా ఎక్కడ బోర్ కొట్టకుండా దర్శకుడు బాబీ అద్భుతమైన కథనంగా ఆవిష్కరించారు. చిరంజీవి రవితేజ ఈ మూవీలో అన్నదమ్ములుగా నటించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే సెకండాఫ్ ఆరంభంలో రవితేజ క్యారెక్టర్ ఎంటర్ అవుతుంది. క్లైమాక్స్ ముందు చనిపోతుంది. అయితే వీరిద్దరి మధ్య వచ్చే క్లైమాక్స్ ఎపిసోడ్ చాలా ఎమోషనల్ గా సాగుతుంది. రవితేజ చనిపోయే సమయంలో అన్నయ్య వీరయ్యతో జరిగే సంభాషణ ప్రేక్షకులని భాగా కనెక్ట్ అయ్యింది. ఈ సన్నివేశం గురించి తాజాగా జరిగిన సక్సెస్ మీట్ లో చిరంజీవి ఆసక్తికర విషయాలు బయటపెట్టాడు. ఈ సీన్ లో తాను ఎలాంటి గ్లిజరిన్ వాడకుండానే కన్నీళ్లు పెట్టుకున్నా అని చిరంజీవి చెప్పారు. ఆ ఎమోషనల్ సీన్ చేసే సమయంలో నిజానికి రవితేజ కాకుండా ఇంకెవరైనా ఉంటే ఆ స్థాయిలో చేయలేకపోయేవాడినేమో అని రవితేజ చెప్పారు. రవితేజని కేవలం తన తమ్ముడుగా భావించడం వలన ఆ ఎమోషనల్ సీన్ లో గ్లిజరిన్ లేకుండా చేయగలిగానని అలాగే అద్భుతంగా స్క్రీన్ పై ప్రేక్షకులని కంటతడి పెట్టించే విధంగా వచ్చిందని స్టేజ్ పై చిరంజీవి రవితేజని ఉద్దేశించి కామెంట్స్ చేశారు. ఇప్పుడు ఇవి వైరల్ గా మారాయి. అలాగే మా ఇద్దరి కాంబినేషన్ లో వచ్చే అన్ని సీన్స్ కూడా ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పించే విధంగా ఉన్నాయని చిరంజీవి అన్నారు.

# గొప్ప మనసు చాటుకున్న నందమూరి బాలకృష్ణ!

మన టాలీవుడ్ హీరోలు వెండితెరపైనే కాదు రియల్ లైఫ్ లోనూ హీరోలే. ఈ విషయాన్ని పలు సందర్భాల్లోనూ నిరూపించారు కూడా. ఇప్పటికీ తమ పేరు బయటకి రాకుండా పబ్లిసిటీకి దూరంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ తమ సహృదయతను చాటుకుంటున్నారు. మహేష్ బాబు వేయి మందికి పైగా చిన్నారులకు హార్ట్ ఆపరేషన్ చేయించి తన గొప్ప మనసుని చాటుకుంటూ ఇప్పటికీ తన వంతుగా సహాయం చేస్తూనే వున్నారు. మెగాస్టార్ చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా సహాయం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ తను చేసే సహాయం బయటికి తెలియనివ్వడం లేదు. కానీ తను తోచిన సహాయాన్ని మాత్రం కంటిన్యూ చేస్తూనే వున్నారు. ఇక యంగ్ హీరోల్లో విజయ్ దేవరకొండ కూడా కోవిడ్ నుంచి తనదైన పంథాలో మిడిల్ క్లాస్ కి సహాయం చేస్తూ తన గొప్ప మనసుని చాటుకుంటున్నారు. ఇక అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ కూడా తన వంతుగా ఎంతో మందికి సహాయపడుతున్నారు. తన తల్లి బసవతారకం పేరు మీద నెలకొల్పిన క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా సేవ చేస్తున్నారు. ఎంతో మందికి డబ్బు లేకుండా ఆపరేషన్ లు క్యాన్సర్ చికిత్సలు చేయిస్తున్నారు. డబ్బులు కూడా ఇస్తూ తన గొప్ప మనసును చాటుకుంటున్నారు.



రీసెంట్ గా క్యాన్సర్ కి గురైన ఓ అమ్మాయికి తన సొంత ఖర్చులతో వైద్యం చేయించిన బాలకృష్ణ తను హోస్ట్ గా వ్యవహరిస్తున్న అన్ స్టాపబుల్ విత్ ఎన్ బికె టాక్ షో ప్రభాస్ గోపీచంద్ ల ఎపిసోడ్ కు తనని తన ఫ్యామిలీని ఆహ్వానించి వేదికగా సాక్షిగా మరి కొంత మొత్తాన్ని అందించిన సహృదయతను చాటుకున్నారు. తన చుట్టూ వున్న ఆళ్లపై అభిమానులపై బాలయ్య ఫైర్ అవుతాడనే టాక్ వుంది. అది బాలయ్యలోని ఓ కోణం మాత్రమే. తన సహాయం అర్థించకపోయినా ఆపదలో వున్న వారి గురించి తెలుసుకుని బాలయ్య స్పందిస్తుంటారు. ఆ కుటుంబానికి ఆర్థకంగా అండగా వుంటున్నారు. రీసెంట్ గా మరోసారి బాలకృష్ణ తన గొప్ప మనసుని చాటుకుని అందిరి ఆశ్చర్యపరిచారు. అనంతపురంకు చెందిన ఓ అమ్మాయి ఇంటర్ చదువుతూ బోన్ క్యాన్సర్ తో బాధపడుతోంది. తన ట్రీట్మెంట్ కోసం డాక్టర్లు రూ. 10 లక్షలు ఖర్చవుతుందని చెప్పారట. వారి ఆర్ధిక స్తోమత అంతంత మాత్రంగానే వుండటంతో పాపకు చికిత్స చేయించలేకపోతున్నారట. ఈ విషయం తెలుకున్న నందమూరి బాలకృష్ణ వెంటనే వారికి ఫోన్ చేశారట. విషయం తెలుసుకుని పాప ట్రీట్మెంట్ కోసం డాక్టర్లతో మాట్లాడి వెంటనే ట్రీట్మెంట్ ని మొదలు పెట్టించారట బాలయ్య. ఈ విషయం తెలిసి బాలయ్య అభిమానులు జై బాలయ్య అంటూ నెట్టింట ట్రెండ్ చేస్తున్నారు.

# మరో ఫెస్టివల్ కు టార్గెట్ సెట్ చేసిన సూర్య

కోలీవుడ్ లో స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్న నటుడు సూర్య. జైభీమ్ ఆకాశం నీ హద్దురా సినిమాతో సూర్య గత రెండేళ్ళు సూపర్ బ్లాక్ బస్టర్ హిట్స్ ని తన ఖాతాలో వేసుకున్నాడు. అలాగే నేషనల్ అవార్డులని కూడా సొంతం చేసుకున్నాడు. ఈ రెండు సినిమాలు రిలీజ్ అయిన అన్ని భాషలలో సూపర్ హిట్ అయ్యాయి. కోలీవుడ్ రేంజ్ లోనే తెలుగులో కూడా సూర్యకి మంచి ఫ్యాన్ క్రేజ్ ఉంది. ఆయన సినిమాలకి మంచి ఓపెనింగ్స్ కూడా వస్తాయి. సూర్య నుంచి ఒక సినిమా వస్తుంది అంటే కచ్చితంగా అందులో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది అనే అభిప్రాయం ప్రేక్షకులలో ఉంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం సూర్య శివ దర్శకత్వంలో పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో పీరియాడికల్ బ్యాక్ డ్రాప్ లో ఈ మూవీ తెరకెక్కుతుంది. ఈ సినిమాలో హీరో సూర్య వారియర్ రోల్ లో కనిపించబోతున్నాడు. దిశా పటాని ఈ సినిమాలో హీరోయిన్ గా కనిపించబోతుంది. భారీ బడ్జెట్ తో పాటు భారీ



తారాగణంతో ఈ మూవీని దర్శకుడు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. హిస్టోరికల్ నేపథ్యంలో కథని చెప్పబోతున్నాడని తెలుస్తుంది. ఓ విధంగా చెప్పాలంటే సూర్య కెరియర్ లో మొదటి ఇలాంటి హిస్టోరికల్ బ్యాక్ డ్రాప్ లో క్యారెక్టర్ చేస్తున్నాడు.




# కీర్తి సురేష్ రెట్రో లుక్ లో అదరగొట్టేసింది!



క్రేజీ హీరోయిన్ కీర్తి సురేష్ మహానటి తరువాత తన పంథా పూర్తిగా మార్చుకుంది. ఓ పక్క కమర్షియల్ హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే మరో పక్క తన టేస్ట్ కి తగ్గ లేడీ ఓరియెంటెడ్ మూవీస్ చేస్తూ రెండు రకాల సినిమాలతో తన కెరీర్ ని బ్యాలెన్స్ చేసుకుంటూ పక్కా ప్లానింగ్ తో వెళుతోంది. ప్రస్తుతం తెలుగులో నేచురల్ స్టార్ కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ డ్రామా దసరా లో హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీని మార్చి 30న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీని ఐదు భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు. ఇక ఈ మూవీతో పాటు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న భోళా శంకర్ లోనూ కీర్తి సురేష్ నటిస్తోంది. అయితే ఇందులో తనది హీరోయిన్ క్యారెక్టర్ కాదు. చిరుకు చెల్లెలిగా కనిపించబోతోంది. తమిళ మూవీ వేదాలం ఆధారంగా ఈ మూవీని రీమేక్ చేస్తున్నారు. మెహర్ రమేష్ రూపొందిస్తున్న ఈ సినిమాని ఏకె ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై అనిల్ సుంకర నిర్మిస్తున్నారు. త్వరలో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇదిలా వుంటే రెండు కమర్షియల్ ఎంటర్ టైనర్ లలో నటిస్తే ఓ హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీలో నటిస్తున్న కీర్తి సురేష్ తాజాగా ఓ మహిళా ప్రధాన మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com